గోలకొండ పత్రిక

35643

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 213

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర మార్గశిర బ॥ ౧౫ శనివారము (౨౪ డిసెంబరు ౧౯౨౭) } సంచిక ౬౩

ఆంధ్ర విశ్వవిద్యాలయము

సెలెక్టు కమిటీవారి రిపోర్టు

అనంతపురమును కార్యస్థానముగను కేంద్రముగను నిర్ణయించుట

ఆంధ్ర విశ్వవిద్యాలయపు సెలెక్టు కమిటీవారు ఈ క్రింది విధముగ రిపోర్టు చేసినటుల తెలియుచున్నది.

కార్యస్థాన నిర్ణయము

ఆంధ్ర విశ్వవిద్యాలయ కార్యస్థాన నిర్ణయమును ప్రభుత్వమువారికి వదలివేయ రాదనియు. అనంతపురమునందే కార్యస్థానమును స్థాపింపవలెననియు అధిక సంఖ్యాకులచే ఆమోదింపబడెను.

"ఆనర్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులు"

పోస్టు గ్రాడ్యుయేటు రిసెర్చి శాఖలయందున్నత తరగతుల యభివృద్ధిని బడయుటకును, సాంకేతిక విద్యలు దప్ప మిగత ఆనర్సు కోర్సులన్నిటిని మితవ్యయముతో అభివృద్ధి జేయుటకును కేంద్రీకరణ మావశ్యకమని తలంచినందున ఒకే కేంద్రమునందు, ఆనర్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సుల నన్నిటిని కేంద్రీకరింప వలయునని కమిటీవారు అభిప్రాయపడుచున్నారు. అందుచేత 'అనంతపురమందు ఆనర్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులను కేంద్రీకరింపవలయును' అని వచించ బడినది.

"ఒక కేంద్రము సమస్య"

చట్టమునందుదహరింపబడిన అనంతపురము, రాజమహేంద్రవరము, విశాఖపట్టణములతో పాటు బెజవాడయందును మరొక కేంద్రమును స్థాపింపవలయునని శ్రీ గొల్లపల్లి జమిందారుగారు కోరినను బిల్లువిషయమై కమిటీవారు ఆనర్సు పోస్టు గ్రాడ్యుయేటు కోర్సులన్నియు ఒకే కేంద్రమునందుండవలెనని నిర్ణయించుటచే అట్టి కేంద్రము అనంతపురముగ నిర్ణయింపబడినందున బెజవాడయందు మరొక కేంద్ర ముండరాదనియు నిర్ణయించిరి.

"గుంటూరునందు కేంద్ర ముండరాదు"

చట్టమునందున్న మూడు కేంద్రములకు మాత్రమే గాక గుంటూరునందును మరొక కేంద్రము స్థాపింపవలయునని శ్రీ పిల్లలమఱ్ఱి ఆంజనేయులుగారు ప్రతిపాదించిన బిల్లు విషయమై గుంటూరునందు మరొక కేంద్రమును స్థాపించుటకు ప్రతికూలముగ నిర్ణయించిరి.

కార్యస్థానమునకు ఆనర్సు పోస్టుగ్రాడ్యుయేటు కోర్సుల కేంద్రీకరణమునకును గూడ మదనపల్లె కంటెను అనంతపురమే ఉచితమని(?) కమిటీవారు నిర్ణయించిరి.

"అన్ని మండలములయందు ఫస్టుగ్రేడు కళాశాలల యభివృద్ధి"

ఫస్టుగ్రేడు కళాశాలలన్ని తావులందు నా క్రమేణ యభివృద్ధి చేయబడవలెనా ప్రస్తుతము చట్టమునందుగల నిబంధనలతో కమిటీవారేకీభవింపరైరి(?). ఆంధ్రమండలమున్నటువంటి ఉన్నత విద్యాభివృద్ధికి హానిగాను(?) ఆంధ్రవిశ్వవిద్యాలయమును చట్టము ఏర్పాటు చేసినటుల కనబడుట గాని, ఎప్పుడైనను ఫస్టుగ్రేడు కళాశాలలభివృద్ధి చేయబడుటకవకాశముండవలెననియు ప్రస్తుత చట్టమువలనే పలుచోటుల(?) ఫస్టుగ్రేడు కళాశాలలభివృద్ధియగుటకవకాశముండగా ఇతర స్థలముల కట్టి యవకాశమొసంగకుండుట కెట్టి కారణమును లేదని తలంచిరి.

పై రిపోర్టునకు భిన్నాభిప్రాయములు గలవనియు, అనంతపురమునకు మారుగ బెజవాడయందే కేంద్రీకరణము, కార్యస్థానము నేర్పాటు చేయవలయునని యొకరును రాజమహేంద్రవరమునందు ఏర్పాటు గావింపవలయునని మరొకరును భిన్నాభిప్రాయములు తెల్పినటులగూడ తెలియుచున్నది.

మిస్ మేయో గారి స్వదేశస్థితి

మిస్ మేయో 'భారతమాత' యను నికృష్ట గ్రంథమొకటి ఇండియా కార్యాలయమువారి ప్రోత్సాహమున వ్రాసిన అమెరికా కన్య భారతీయులు స్వాతంత్ర్యము బడసి తమవారికన్న మిన్న యగుదురని కాబోలు దిగులొంది యసందర్భపు విషయములు పలుకుచు భారతీయులు స్వాతంత్ర్యార్హులు కారని పాశ్చాత్యులలో దురభిప్రాయము కలుగ జేయుటకై యీ గ్రంథము వ్రాసి ధన్యురాలైనది. ఇంతకు పూర్వమీ కన్య ఫిలిప్పైను దీవుల వాసుల గురించి దురభిప్రాయము కలుగజేసినది. ఇకముందు జపానీయుల యాధీనమందలి ప్రజల గురించి వ్రాయ సమకట్టె నిప్పుడు.

ఒక దేశీయుల గురించి వ్రాయ దలచినవారి సుగుణములను, దుర్గుణములను నిజస్థితికి న్యాయముగా నుండ వ్రాయుట మానవ లక్షణము. దేశీయుల సంబంధపు మాటలను తన విషయమునకు నాధారముగా జేసి యెజావు పరచుకొనుట పాశ్చాత్యుల, ముఖ్యముగా అమెరికనుల యలవాటై యున్నట్లున్నది. మిస్ మేయో మతానుసారము భారతీయులింకను యడవి మనుష్యులే కానిచో, నాగరికులమని విర్రవీగు యమెరికనుల స్థితి గమనింపుడు:—

ప్రస్తుతము అమెరికాయందు విద్యావంతుల నూతన తెగ యొకటి యేర్పడినది. వీరందరు దేశమందు వివిధ రూపములైన నేరములు సలిపి జీవనము గడుపుచుందురు. విద్యాధిక్యతవలన వీరు ప్రతి నేరము శాస్త్రరీత్యా (సైన్సు సహాయమున) జరుపుచుందురు. పూర్వపు పాత రీతులుగాని, అనుభవములుగాని, సాధనములుగాని వీరు వాడరు. నూతన వస్తువులతో తమ దిగ్విజయ యాత్ర సాగించుచుందురు. మోటారు, రసాయనిక పద్ధతులు, ఛాయాకర్షణము (ఫోటోగ్రాఫి) మొదలగునవి వీరికి సాధనములు.

నేరముల యభివృద్ధి

దేశమందెన్నియో కట్టుదిట్టములున్నను ప్రతి సంవత్సరము నేరస్థుల సంఖ్య హెచ్చుచున్నది. [illegible] సంవత్సరమునకు పూర్వము నేరముల సంఖ్య ౫ శాతముండెనో దాని సంఖ్య ప్రస్తుతము [illegible] వరకు పెరిగినది. అనగా సుమారు నాల్గింతలు హెచ్చినది. నూతన నేరస్థుల సంఖ్య దినదినాభివృద్ధి గాంచుచున్నందున న్యాయస్థానాధీశులకు పని పెరుగుచున్నది. మద్యపాన నేరములు తగ్గుచున్నను (యీ దేశమందు మద్యపానము న్యాయ విరుద్ధముగా నిషేధించబడినది) మద్యము మాత్రము పూర్వముకన్న పదింతలు హెచ్చుగా వ్యయమగుచున్నది. ఈ దేశమునందు మద్యమును కొని తెచ్చుటకు క్రొత్త క్రొత్త నూతన పద్ధతులు అవలంబింపబడుచున్నవి.

హత్యల వృద్ధి

పూర్వముకన్న దేశమునందు కన్నములు వేయుట దొంగతనములు అధికముగా వృద్ధిగాంచినవి. కాని యన్నిటికన్న హత్యలధికముగా విశ్వవిద్యాలయ విద్యార్థుల హత్యలు [illegible]

యీ హత్య లేమియు లేవని విశ్వసింపబడు కట్టుదిట్టములు గావించి పలుపలు హత్యలు వృద్ధిగాంచుచున్నవి. జరిగిన హత్యల సూచి సక్రమముగా రక్షకభటులవారికి తెలుపబడకున్నను, సంఖ్య మాత్రము హెచ్చుచున్నది, ఒక హత్య పరిశోధనలో పలు హత్యల విషయములు బహిర్గతమగుచున్నవి. నేరస్థులు సహజముగా విద్యావంతులైనందున పరిశోధనలు ఫలించుటలేదు. హంతకుడు చిక్కినను జరిగిన నేరము గురించి విచారింపబడక పూర్వపు హత్యల గురించి విచారింపబడును. నేరస్థులలో సహజముగా రెండు గుణములు గోచరించుచుండును. ౧. విద్యావంతులైనందున మిక్కిలి చాతుర్యవంతులేగాక గర్వపోతులై యుందురు. వీరిలో నిర్లక్ష్య భావము మెండుగా నుండును. ౨. హత్య జరుపుట వీరికి బొమ్మలాట. ఎట్టి కారణ సన్నాహము నవసరముండదు. హత్య జరుగనిచో జీవించదనిన యతిశయోక్తి కాదు.

పశ్చాత్తాపము

పశ్చాత్తాప మేపాటిదో వీరికి దెలియనే తెలియదు. మనుష్యునియందు పశ్చాత్తాపమనెడి భావము కలదాయని వీరికి సందేహము. న్యాయస్థానమునందు నేరము చేసిన పశ్చాత్తాపము తెలుపు ముఖలక్షణముల కనపరుపరు. నిర్భయముగా నాటకము జూడబోయిన వానివలె యతని చేష్టలుండును. యస్. యఫ్రాన్, గ్రోగుర్ యను వారిపై పెక్కు నేరములు మోపబడి ముఖ్యముగా చికాగో నగరమునందలి పాఠశాలల విద్యార్థుల హత్యలు, విరోమోల్డ్, యూనియన్, ప్రాకోమ్, పట్టణాల్యంసములకు బాంబుల్ప్రేల్చిన నేరములపై న్యాయస్థానముల కీడ్వబడిరి. న్యాయస్థానమందు వీరి ముఖమునెట్టియు విలక్షణముల గనబరచక గర్వముగానే నలువిక్కుల దృష్టిని ప్రసరించుచుండెను. వీరిలో గ్రోగుర్ యను వీరుడు రంగస్థల మందలి నటకుని వలె నటించుచుండెను. వీరికి విరుద్ధముగా నొక స్త్రీ వాజ్మూలమియ్యగా కార్యము ముగిసిన పిదప గౌరవముగా మోకాళ్లపై వంగి యామె హస్తమును ముద్దిడుకొనిరి. న్యాయాధికారులను తమ వాక్చాతుర్యము వలన మూగి వానివలె నొనర్చిరి.

కొంతొస హారణములు

ఈ నేరములు దినదినము వృద్ధిగాంచుచున్నవి. కొందరి స్త్రీలపై కన్నము వేయుట, దొంగతనము, హత్య మొదలగు నేరము నారోపింపబడినవి. ప్రదర్శనశాల మాత్ర మిషతో గావించిన కొంతాప హారణములకు మితిలేదు. కన్యల ప్రేమపాశము, డబ్బు ఆశగొని, లేవదీసికొనిపోయిన స్త్రీల సంఖ్య మిక్కుటముగా గలదు. ముఖ్యముగా విద్యార్థినులే పెక్కుసగా యీ యత్నముల కొంతాపహారములకు గురియగుచుందురు.

నేరస్థుల ధైర్యము

కొందరి నేరస్థుల ధైర్యము విచిత్రముగా నుండును. పట్టుబడినప్పుడే గాక న్యాయస్థానమునందును అతిశయము ధైర్యముగా నిర్దోషులవలె మెలంగుచుందురు. న్యాయాధికారి ప్రశ్నలకు నిర్భయముగా నేరస్థులు జవాబులొసంగుచుందురు. న్యాయాధికారి తీర్పు చెప్పుచుండగ నేరస్థులు భేష్! భేష్!! యని నాటకము చూచువారివలె యుందురు. లెఘంసన్ యను హంతకుని కొరకై విధింపబడిన పిస్తూలు పోలీసు వెంబడి వెళ్లుచుండగా పోలీసుతో "మీ సర్కారు వారు మీకు పెద్దమనుష్యులతో మెలగు నడవడిక నేర్పలేదా? నేరమారోపింపబడినంతనే నేరం తెలిసికొనవా?" యని లెనధర్మ్యులపై పశ్చాత్తాప పడక విగ్రహులై బలుకుచుండిరి. పూర్వపు నేరస్థులు తాము చేయు కార్యము హీనమని దలచి తమ జీవితము దైన్యస్థితిలో భావించుచుండిరి. ఇప్పటి వారలైనను తమ కార్యములు సుకార్యములని వాదించి న్యాయశాస్త్రము సారము శిక్షార్హులు కాకుండుటకు ప్రయత్నించుచుందురు.

బందిపోటులు

దేశమునందు బందిపోటులు విపరీతముగా జరుగుచుండును. వీరు మోటారు కారుల తమ వెంబడి యుంచుకొందురు. సహజముగా కోటీశ్వరులను, వర్తకులను, బ్యాంకులను దోచుకొనుచుందురు. బ్యాంకు ధనము దోచుకొని బ్యాంకు నౌకరుల పత్రములను తాము ధరించుకొని యథేచ్ఛగా మోటారులలో బోయెదరు. కర్మముజాలక పోలీసువారు వెంబడించినను వెంబడనే పిస్తోలుతో వందరకు యమపురి కంపెదరు. వీరికి బందిపోటులు నిత్యకృత్యమై యుండును.

కావలెను

ఇద్దరు కన్యకలు. ఈ కన్యకలు విద్యావతులై రజస్వలలై యుండవలెను. వీరి తల్లిదండ్రులు ఆర్య సమాజములో గాని బ్రహ్మ సమాజములో గాని చేరిన బ్రాహ్మణులైనను వైశ్యులైనను బాధకము లేదు.

వెండియు నార్య బ్రహ్మ సమాజములో చేరని తదితర కులములలోనున్న బాల్య వితంతువులైనను [illegible]. అయితే ఈ కన్యకలు మాత్రము రజస్వలలై విద్యావతులై యుండవలయును.

వరులు వైశ్యులు, ఇందులో నొకరు బి. ఏ. చదువుకొని ప్రస్తుతము యొక పోలీసు యిన్‌స్పెక్టరుగా నున్నారు. వీరి జీతము ప్రస్తుతము 125 రూప్యములు. వీరి వయస్సు ప్రత్యేకముగా ౩౦ సంవత్సరములు. మరియొకరు, హైదరాబాదులో, బి. ఏ. క్లాసునందు చదువుచున్నారు. వీరి బంధువులలో చాలామంది ప్లీడర్లుగను, ఉద్యోగస్థులుగ నున్నారు.

ఇందు విషయమై యుత్తర ప్రత్యుత్తరములు జరుప గోరువారు ఈ క్రింది చిరునామాకు జరుప గోరుచున్నాడను.

అడ్రెసు
జి. యం. మనోహరరావుగారు
C/o. గోలకొండ పత్రికాధిపతి
త్రూపుబజారు
హైదరాబాదు (దక్కన్)

గంధర్వాంగనల సభ

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

మొన్నటి నవంబరు ౨౨ వ తేది సాయంకాలము మదరాసు ఆచారప్పన్ వీధిలో శ్రీమాన్ కృష్ణాచార్యులవారి యాజమాన్యమున పెద్దసభ జరిగినట్లు, అందు శ్రీమతులు వెంకటరత్నమ్మగారు చౌదరి కన్నమ్మగారు కృష్ణవేణమ్మగారు తాయారమ్మగారు స్వర్ణకారమ్మగారు మొదలగు రమణులును పాల్గొన్నట్లును విశేషించి న్యాయవాదిరత్నము వకీలయ్యగారును, శ్రీమాన్ గద్దె రంగయ్య నాయుడుగారును మొదలగు పెద్దమనుష్యులును గూడవచ్చి పాల్గొన్నట్లును వేశ్యజేతకు రంగయ్య నాయుడుగారు గూడ దేవదాసీలు మొదటి తీర్మానమును ఉపన్యసించి యింటి వల డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు శాసన సభలో ప్రతిపాదించిన బిల్లును పూర్తిగా ఖండించినట్లును రంగయ్య నాయుడుగారు ఇటీవలలో తాము దేవదాసీలను గురించి విస్తృత ప్రచారము చేసినట్లు యంగీకరించి వారినియు అర్థవర్తనితో ౨౨-౧౧-౨౮ ప్రకటింపబడినది.

ఆ తీర్మానముల వేశ్యలు సభచేసి యిట్లు తీర్మానించుట, రంగయ్య నాయుడుగారి వంటి సంస్కర్తలు తమ పొరపాటు నంగీకరించి వారి యుద్యమమునకు చేయూతనిచ్చుట చాల మంచి సంగతులు.

అసలు దేవదాసీల పద్ధతి యొక్క శ్రేయస్సేమి? ఈ ప్రశ్నకు మన సంస్కర్తలు వెంటనే వ్యభిచారము అని ఘోషింతురు. ఈ నిశ్చయము నిజముగ తేలదగినది. ఆగ్నేయముల సహవాసము వలనను ఇతర దేశముల వలనను సంస్కర్తలందరును వేశ్యావృత్తిని వ్యభిచారముగా నిర్ధరించినారు. వేశ్యలు పెండ్లి యాడక పోవుట వల్లనే బ్రహ్మచారిణులుగ నుండక పురుషులతో వైషయిక సుఖదుఃఖములు కలుగజేసి కొనుట వినిన బట్టి వారట్లు స్థాననిశ్చయము చేసికొని రేగాని వేశ్యావృత్తి నిజముగ వ్యభిచారమే యయితే వేశ్యలను మనపూర్వులు సంగీతము, నృత్యము అభ్యసించుటకు ఎందుకు విధించినారో గమనింపవలెను.

వేశ్యావృత్తి వ్యభిచార మొంటిమాత్రమును కాదు. సకలజాతుల యందును నృత్యమునకు, గానమునకు, అభినయమునకు పరమాదరము గలదు. ఆ కళల ప్రదర్శించుటకే—అనగా హిందూ వాఙ్మయము యొక్క పరిణామ సూక్ష్మము చాటుటకే వేశ్యలు ఏర్పడినారు. అయితే హిందూదేశము యొక్క శీతోష్ణస్థితి బట్టి పురుషులు తమ భార్యలకు ఆకళలను ప్రదర్శించుటకు సభలకు పోనిచ్చినారు కాకపోవుట చేత ను ఆకళలను చెప్పుకొన వలెనను విశేష విద్యాపరిశ్రమ చేయవలసి యుండుట వలనను, వివాహములు విఘ్న కొంటకములు, కాబట్టి మనవారు ఏ స్త్రీలకు ఆకళల నప్పగించిరో వారికి వివాహము కనికొరదని విధించినారు.

సాంప్రదాయములలో వేశ్యలంటి ప్రత్యేకజాతి లేదంటే వాస్తవ్యమే. అయితే యీ కళలకోసము మన పూర్వులు వేశ్యాజాతిని ఏర్పరిచినారో ఆకళలను వారు ప్రతి స్త్రీకిని, ప్రతి పురుషునకును గూడ విధించుకొనినారు. కావుననే ఆకాలములో స్త్రీ పురుషులు కలిసి అంటే ఒకని భార్య యింకొకని కౌగలించుకొని (ఏయని భార్య వానితో సమావేశములలో నృత్యముల చేయరాదు. పర పురుషుని తోడనే చేయవలయును. ఒకవాడు నృత్యము చేసిన పురుషునితో ఆ సమావేశములో మరల నృత్యమును చేయరాదు.) బహిరంగముగా నృత్యము చేయుదురు. అవివ్యలో వారి తేలిన వారిని వారు నెత్తిమీద పెట్టుకొని పూజించెదరు.

అట్టి యేర్పాటు మన సంస్కర్తలు మన సంఘములో ప్రవేశపెట్టెదరా? అది సాధ్యమా? వారట్లు ప్రయత్నించి అది సాధ్యమైతే ఇక వేశ్యాజాతి యొక్క ఆవశ్యకముండదు. ఏమన, ఏకళల నిమిత్తమొక ప్రత్యేకజాతి నిర్మింప వలసి వచ్చినదో ఆకళలు సర్వసామాన్యము లైనప్పుడిక ప్రత్యేకజాతి యెందుకు.

ఇంతవరకు ఏ వేశ్య నృత్యగానాభినయాదులయందు ప్రవీణురాలో ఆమెనే మనము సభలకు తెచ్చుకొని గౌరవించుచున్నాము; గాని సౌందర్యవతియై విహారపరవశ్యమున ముంచి తేలగల కేవలవేశ్యను గౌరవించుటలేదు. పట్టాభిషేక మూలకు కళలను నేర్చిన వారి యందే దేశము యొక్క సద్భావము ఉండెనో సభా సమావేశములలో మనము దానిని విస్మరించుచున్నాము. కాని అది నుండుట వలన అద్భుతమైన మనము బహిష్కరించుట లేదు. ప్రఖ్యాతి వహించిన మన మహారథులలో గూడ కొందరు మధుపానము చేయుచున్నారు. అయినను పెద్దలందరును వారిని గౌరవించి సభలకు రాసించి కథలు చెప్పించి విని యానందించుచున్నారు. ఇక్కడ కళయేగాని శీలము ప్రధానము గాదు. శీలమునే ప్రధానముగా చేసికొనినచో ప్రపంచమున కళలెప్పుడో నశించియే యుండును.

అదియుగాక వేశ్యలుండుట వలననే మన సంఘము చెడిపోలేదు. మన చక్రవర్తులు భూమండలము నేకచ్ఛత్రాధిపత్యముగ నేలిన కాలములో వేశ్యలను గల నాదర పెట్టుచుండెడివో పురాణములు గ్రంథములు చిత్రములు మొదలైన తెలియగలదు.

వాస్తవముగా వేశ్యావృత్తి తగ్గించుట యన కళలను చంపుట గాని వ్యభిచారమును తగ్గించుట యెంతమాత్రమును గాదు.

ఇంతవరకు మన సంస్కర్తలు వేశ్యలమీద ధ్వజమెత్తుటకు కారణములు. వారు మాతృభాషామయములో సద్గుణములు కొలందుట యొకటి. సాంప్రదాయములను దేవతులుగా భావించుట యొకటి. మన స్వాతంత్ర్యమునందే మాధుర్యమును, జీవనమును ఈ కృత్రిమతను లాలిత్యమును వాస్తవముగా నాటేసుకొనుటగదు.

మన సంస్కర్తలలో పవిత్రములైన దేవాలయములలో అపవిత్రలైన వేశ్యలచే సేవలు చేయించుట చాల తప్పు అను నిశ్చయము గలదు, వాస్తవముగా విచారించిన అవిచారమూలకమే. ఈ తర్కమేమి మంచిదగు తపసులు చేయుచున్నారు, దీక్షగా ఇట్టివి మంచివా? దేవాలయ కల్యాణములు, శ్రీరామ నవమి (గారాజోత్సవములు) ఇట్టివి పుర వేసంతోత్సవములు, గజోత్సవములు, బాలభోగ రాజభోగములు ఇట్టివి మంచివా?

డాక్టరు ముత్తులక్ష్మమ్మగారు కానవచ్చు వేశ్యలను గురించి యీ బిల్లును ప్రవేశపెట్టి యున్నందుకు అందుకు కారణము ఉండదనుకొందము ఏ యోవెంకు హిందూసంఘము యొక్క నిర్మాణరహస్యము తెలియక పోవుట, తెలిసినది అది తెలిసి యుండినచో అసహ్యమనిగాదు, సాంప్రదాయముల సంస్కారములు మంచివిగను, ఆగకరించు తగినవిగను నుండుట హిందూసంఘమునకు సంస్కర్తలు కళాంగములకుగూడ గొప్పదోషముకే.

పైన చెప్పబడిన గంధర్వాంగనల సభ సుసమయమున జరిగినదని చెప్పవచ్చును. కళాభిమానులైనవారిప్పుడు నృత్యాభినయములకు కలుగబోవు ఆపత్తును దలచికొని చాలశోకపడు చున్నారు. వెంకటగిరి నాగరత్నము గారిట్టి విదుషీమణులు బహిరంగ సభలు కూర్చి దేవదాసీపద్ధతి మంచిదని ఆవశ్యకమైనదని తీర్మానించుటయే గాక దానిని నిర్మూలించ జూచువారిని దృఢముగా నెదుర్కొనుట వలన కళాభిమానులు త్వరలోనే కదిలినవారై వేశ్యలలోగల లోపములు సవరించి నృత్యాభినయములకు తగిన బలము కల్గింప బూనుకొందురని యూహింప వచ్చును.

(ఆంధ్ర)

వెట్టిబందము

వి గా

దసరా పండుగలకు మన ప్రభుత్వముగారు "వెట్టిబందము" ను గురించి కఠినమైన ఫర్మానును వెల్లడించి యుండిరి. అది కార్యరూపమును దాల్చినదో లేదో విచారించు వారెవరు. పలువురు ఉద్యోగస్థులు దీనిని తమ స్వకీయముగా బాధింప చుండుట గాంచుచుందుము. ఇటీవల నొక దృశ్యమును కాంచవలసి యుండెను. డిచ్పల్లి స్టేషను సమీపమున సుమారు రాయబండ్లు పడియుండెను. వానిసిటి గరీబులను విచారింపగా— కామారెడ్డి పాదము గ్రామమునుండి ఇక్కడకు ౫౦ మైళ్ల దూరమనియు, రాముమోను బండి మస్తు ౨౨. రూపాయల కిచ్చెదమని చెప్పి, ఆరూపాయలు మాత్రము అడ్వాన్సుగా నిచ్చి ఖజానాను తీసికొని మాయదారి నక్సీనీసు గారు వచ్చిరనియు, వారు హైద్రాబాదు కెళ్లి యింకా రాలేదనియు, వారు వచ్చువరకు ఇక్కడ నుండవలెనుయని మిగత రూపాయలు దొరకవనియు మే మిట్లువిడిచి వారము దినము లయినదనియు వారిచ్చిన రూపాయలు మే మింటికిపంపి తెచ్చుకొన దయాళుర పరిహారము లేనపుడే ఖాయిదా పోయినారనియు, మా కష్టములు విచారించువారే లేరనియు చెప్పిరి. వెట్టిబందు శాసనమునకు అనుబంధమేట్లు నిర్విన్నదిమీ.

మిత్రద్రోహి

వివిధ విషయములు.

కమాల్ పాషాగారి వివాహము.

బర్లిన్ రిపబ్లిక్ సభాధ్యక్షులగు ముస్తఫా కమాల్ పాషాగారు అఫ్గను సార్వభౌములగు అమీరు అమానుల్లా ఖానుగారి సోదరిని వివాహము మాడుదురని నొక వదంతిగలదు

కాశ్మీరు మహారాజు

కాశ్మీరు మహారాజుగారికి పుత్రోదయ మగుటచే డిసెంబరు ౧౦వ తేదీ నాడు అత్యంత సంతోషము ప్రకటింపబడెను.

స్వామి జోన్సుగారు ఆశ్రమ స్థాపన

డాక్టరు స్వామి జోన్సుగారు నైనిటాలునందు వచ్చే వేసంగిలో నొక నూతన ఆశ్రమమును స్థాపింప నున్నారని తెలియుచున్నది.

ప్రవిద్వాన్ చంద్రశేఖరు స్మృతిపొందిరి

సుప్రసిద్ధ గ్రంథకర్తలగు శ్రీ విద్వాన్ చంద్రశేఖరుగారు అనంతపురము డిసెంబరు ౧౨వ తేదీ నాడు కీర్తిశేషులైరి

ఆదిమాంధ్రసభ-రాజోలు

నవంబరు 19 తేదీన ఆది ఆంధ్రస్థాయి సంఘము వారి యాజమాన్యమున నొక అసాధారణ సభ సమావేశము కావించబడినది

ధర్మన్న కవిగారు అధ్యక్షపీఠము నధిష్ఠించిరి

ఈ దిగువ తీర్మానములు గావింపబడినవి.

ఈ సంవత్సరము జిల్లా తృతీయ ఆదిమాంధ్ర మహాజన సభ రాజోలు గ్రామములో జరుగుటకు ఆమోదించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులుగా గొల్ల చంద్రయ్యగారిని ఉంచుటకు అంగీకరించిరి

12 గురు కార్య దర్శులను 16 గురు ఆహ్వాన సంఘ సభ్యులను ఎన్నుకొనిరి.

రాజప్రతినిధిగారు

రాజప్రతినిధి ఇర్విన్ ప్రభువుగారు సతీ సమేతులై రాజధాని నగరమగు ఢిల్లీ పట్టణమునకు వెడలిరి

యువరాజ శిలావిగ్రహ బహిర్గతము

బొంబాయి గవర్నరుగారగు విల్సన్‌గారు డిసెంబరు ౧౦వ తేదీనాడు సాయంకాలము శాస్త్ర కళాశాల సమీపమున ప్రిన్స్ ఆఫ్ వేల్సు (యువరాజు) గారి శిలావిగ్రహమును మహాజనముల మధ్య బహిరంగ పరచిరి.

అప్గను రాజుగారి సోదరభావము

అప్గను రాజుగారు గాంధి సతియగు శ్రీమతి కస్తూరీ బాయిగారిని కాంగ్రెసు సభయందు జూచి యుండిరి కదా! తరువాత వేరొక సారి అకస్మాత్తుగా రాజుగారు సాయంకాల సమయమున తిరిగి ఆమెను చూచుటకేగి సత్కరించి ఆమెతో ఉర్దూ భాషలో నిట్లు పలికిరి. "మహాత్ముని భార్య మా తల్లివంటిది, భార్యయైనది, పవిత్రురాలైనది" (మహాత్మునితో నేనాతని సోదరుడని అప్తుని స్నేహితుడని చెప్పుము) మిమ్ములను తమ ఆశీస్సులతో గాంధీగారికి ప్రతిపరిచయము కలిగించిరి.

లండనులో శీతలము

మంచు హిమము విస్తారముగ పడుటచే శీతలము అపారముగా నున్నది మనుష్యులు మృత్యువు పాలగుచున్నారు. క్రిస్మసు దినమున మరణించిరి. ఊరేగింపు సాంతము మంచులో మునిగిపోయినది.

అ. భా. క్రైస్తవ మహాసభ

ఆలహాబాదులో జరిగిన అఖిలభారత క్రైస్తవ మహాసభకు విలియంసుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరని తెలియుచున్నది.

కోడి రామమూర్తిగారి సందేశము

కలియుగ భీములగు కోడి రామమూర్తి నాయుడుగారు మద్రాసు యువజన మహాసభకు సందేశమంపిరి

ప్రియమిత్రులగు యువజనులారా మన జాతీయాత్మ గౌరవము మిమ్మును బట్టియుండును. ప్రాచీన ప్రాముఖ్యతగల భారత మాత పుత్రులగు మీరు ముందు ముఖ్యులు కానున్నారు. భారతమాత స్వార్థపరులగు వృద్ధ నాయకులతో విసుగుజెందియున్నది. కావున మీరేవ ముఖ్యులనుట ఆవశ్యకము మీరందరు ఏకమై జాతి మతభేదములు పాటింపక సభ జయప్రదముగ జరుపవలెను

హిందూ మహాసభ రాయల్ కమిషనును బహిష్కరించుట

కాశీ హిందూ మహాసభవారు, భారతీయుల కోర్కెలను లక్ష్యపెట్టక బ్రిటిష్‌వారు కేవలము పార్లమెంటు సభ్యులు మాత్రమేగల విచారణ సంఘమును నియమించి భారతీయుల నవమాన పరచిన బ్రిటిషు ప్రభుత్వమువారి చర్యను నిరసించుచు తీర్మానించిరి.

చెన్నపురి కార్పొరేషన్

రాబోవు అఖిలభారత జాతీయ సభాధ్యక్షులగు డాక్టరు అన్సారీగారు చెన్నపురి కరుదెంచినప్పుడు, వారికి స్వాగతపత్రము సమర్పించుటకు చెన్నపురి కార్పొరేషను సభవారు నిన్న సాయంత్రమేక గ్రీవముగ తీర్మానించిరి

అప్గనిస్తాను నవాబుగారిని సన్మానించకూడదా?

అప్గనిస్తాను నవాబుగారిని బొంబాయి కార్పొరేషను వారు సన్మానించ గూడదని యుత్తరవు జారిచేసిన వైస్రాయిగారి చర్యను నిరసించుటకు మొన్న సాయంకాలము కాంగ్రెసు నగరములో శ్రీనివాస ఆయ్యంగారు యధ్యక్షతను నొక సభ జరిగెను.

కందస్వామి శెట్టిగారు యీ క్రింది తీర్మానము ప్రతిపాదించిరి.

"అప్గనిస్తాన్ అమీరుగారికి బొంబాయి కార్పొరేషనువారు సన్మాన పత్రమును దమ వైస్రాయి సముఖమున సమర్పించకూడదని వైస్రాయిగారు చేసిన యుత్తరవు నిక్షేపకరముగాను నిరంకుశముగాను నిరర్థకముగాను ఉన్నదని యీ సభవారు ఖండించుచున్నారు"

పై తీర్మానము యేకగ్రీవముగా నామోదింపబడిన తరువాత సభ ముగిసెను.

ప్రాచ్య పట్టభద్ర సంఘము

6—12—27వ తేదీన ఆంధ్ర సర్వ కళాశాల పరిషత్తు ప్రథమ పట్ట ప్రదాన సభకు వచ్చిన విద్వచ్ఛిరోమణులచే బెజవాడలో మ. రా. రా. శ్రీ. విద్వాన్ యస్. వీరభద్రశాస్త్రి (పి. ఓ. యల్) గారి యధ్యక్షతక్రింద ఆనాడే విశేష ప్రాచ్య పట్టభద్ర సంఘము నేర్పరచి యొక సంఘమును స్థాపించుచు నిర్ణీత తీర్మానములు గావించిరి.

1 విద్యావ్యాసంగములు పరిశోధనాదికై స్థాపింపబడిన యీ సభలో నాంధ్ర సర్వకళాపరిషత్ వారిచే నొసంగబడు ప్రాచ్యపట్టభద్రులందరును సభ్యులై చందాలు చెల్లించుచు సభ్యులుగా నుండ వలెను

1 అధ్యక్షులు మ. విద్వాన్ యస్. వీరభద్రశాస్త్రి పి. ఓ. యల్

2 ఉపాధ్యక్షులు ,, కే. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి

3 కార్యదర్శి ,, టి. రామకృష్ణయ్య


4 సహాయ కార్యదర్శి ,, వి. యస్. రామానుజాచార్యులు

5 కోశాధిపతి ,, కె. టి. వి. నరసింహాచార్యులు

ఈ సంఘముయొక్క ప్రథమ వార్షిక సభ జనవరి 1927 నెల్లూరులో గాని జరుపుటకు నిశ్చయింపబడినది. కావున నిప్పటి ఆంధ్ర దేశములోని ప్రాచ్య పట్టభద్రులందరును తమతమ చిరునామాలను కార్యదర్శిగారికి చందాతో గూడ పంపుచు ప్రాచ్య పట్టభద్రుల యభివృద్ధి కావశ్యకములగు విషయములను చర్చించుటకు సభయందు పాల్గొన ప్రార్థితులు.

సభ యొక్క జేసి నిర్ణయించుచున్నామని ప్రకటింప బడును.

విద్వాన్ టి. రామకృష్ణయ్య
కార్యదర్శి—ప్రాచ్యపట్టభద్ర సంఘము
కోయిలకుంట్లకు కర్నూలుజిల్లా



మద్రాసు సభలు

మద్రాసు నగరమున నేడొక నూతన జీవనము పొంగి పొరలుచున్నది. ఒకనూతన తేజము ప్రకాశించుచున్నది. ఈ నూతన జీవశక్తి మహా ప్రవాహమై సాటి దేశమంతట ప్రవహించునా? ఈ నూతన తేజము తన కాంతి కిరణములచే భారత సంఘమును ప్రకాశవంతముగ జేసి మూలమూలల దాగియున్న చీకట్లను తరిమివేయునా? ఇది యింత వేగము తేలదు. అయినను ఈ సంస్కార కార్యమున కుపక్రమించుటయే, ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో, నొక మహా కార్యము. నేటి సమావేశ ఫలితము లెటులున్నను, సంస్కారావశ్యకతను భారతీయులు గ్రహించుటయే యొక గణనీయాంశము.

ఈ సభలలో జాతీయ మహాసభ (కాంగ్రెసు) ప్రథమ గణ్యము. గత ౫ సంవత్సరములలో ఈ సంస్థయందు గౌరవము, నమ్మకము, ప్రజలలో నానాటికి క్షీణించినది. ప్రాదివజలలో కాంగ్రెసు భారత దేశ దాస్యవిముక్తికి పాటు బడుటలో సూత్రధారియై యుండెను. కాంగ్రెసులో ప్రతిపాదింపబడిన సూత్రములను వివిధ రాష్ట్రీయ నాయకులామోదించుచుండిరి. అందు విధింపబడిన కార్యక్రమమువారు దీక్షతో కొనసాగించుచుండిరి. నాటి కాంగ్రెసు నిజముగా అఖిల భారత మహాసభయై యుండెను. దాని ప్రకటనలు భారతీయుల ప్రకటనలు దాని. పట్టుదల పట్టుదల. భారతీయుల దాని ప్రతిభ భారతీయుల ప్రతిభ.

కానినేడు కాంగ్రెసట్టి పూజ్యస్థాన మలంకరించుటలేదు. అది దేశీయాభిమతముల నేకగ్రీవముగ ఘోషించుట లేదు. అందు వివిధ పక్షము లేర్పడినవి. దాని కార్యక్రమమును అన్ని పక్షముల వారామోదించుట లేదు. కొందఱు నామమాత్రముననే యీసంస్థలో సభ్యులుగా నున్నారు. తొల్లింటి పట్టుదల, స్వార్థ రాహిత్యము, దేశసేవాదీక్ష వారిలో లోపించినది. ఇప్పుడు సమావేశమగుచున్న కాంగ్రెసు, యీ రాజకీయ కక్షలను మాన్పి, సాంఘిక స్పర్థల నణచి, యైకమత్యము నొసగి, దేశవిముక్తికై దృఢదీక్షతో, ఏకపథ మవలంబించి, నెగడుగాత!

రెండవది భారత యువజన మహాసభ. ఇట్టి సమావేశము మిక్కిలి శుభావహము. నేటి యువకులు భావి పౌరులు. ఏసంస్థను గాని, ప్రచారమునకుగాని పటుత్వమును, స్థిరత్వము నొసగువారు వీరు. దేశముయొక్క భావి వీరిమీదయాధారపడియున్నది. వీరిలో ఐకమత్యము కుదిరిన, భావి దేశీయైకమత్యము సుగమము. వీరిలో దేశీయావేశము ప్రజ్వరిల్లిన, భావి స్వాతంత్ర్య యుద్ధమునకెట్టి కొఱతయు నుండదు. విజ్ఞాన వికాసము జాతీయావేశము, సాంఘిక ఐకమత్యము మున్నగు సుగుణములు మానవజాతిలో ప్రబలవలెనన్న యట్టి సుగుణముల బీజములు వీరిలో నాటవలెను. నేటి సభ యట్టి బీజములనాటి స్థిరముగు రాష్ట్రీయ సంస్థలచే నాబీజముల సంరక్షింప జేసి, పోషించి, దేశీయ సౌభాగ్యమునకు కారణ భూతమగుగాక!

ఈ సందర్భమున అఖిలభారత వ్యాయామ పోటీ జరుగుట మిక్కిలి సంతోషదాయకము. మన దేశమున యువకుల శరీర దార్ఢ్యము మిక్కిలి సిగ్గుచేటు. పాశ్చాత యువకులలోని శరీరపాటవము, ఉత్సాహము, కార్యసాధన, సామర్థ్యము, మన యువకులలో మృగ్యము. పాశ్చాత్య దేశములలో నీవ్యాయామ క్రీడలగూర్చి యెంతయో శ్రద్ధ దీసికొందురు. ప్రతిస్కూలు, కాలేజీ, జాతి, పోటీల జఱపి, బహుమతుల నిచ్చి, యువకులకు వ్యాయామ క్రీడలందు ప్రోత్సాహము నొసగుచు, జాతీయారోగ్యము నభివృద్ధి పఱచుచున్నారు. క్రీడలకు ప్రత్యేక సంస్థలు గలవు. కాని మనలో నిట్టివి లేనేలేవు. మన సాముగరిడీలంతరించినవి. జాతీయ క్రీడలు, పల్లెలలో నక్కడక్కడదప్ప, విద్యార్థులలో నశించినవి. వానితో కూడ వారి శరీర పాటవము క్షీణించినది. మరల యాక్రీడల, విద్యల, నుద్ధరించి, జాతీయ తేజమునకి సమావేశము పాటుపడునని మా కోరిక!

దేశీయ సంస్థానాంతర్గత సమస్యల చర్చించి, అభివృద్ధి మార్గముల జూపుటకు అఖిల భారత సంస్థాన పాలితుల మహాసభ సమావేశమగుచున్నది. బ్రిటిషు ఇండియా ప్రజలు నానాటికి సర్వతో ముఖముగా నభివృద్ధి గాంచుచుండ, సంస్థాన ప్రజలు మొద్దులై, మూర్ఖులై, కాలుబడి యుండజాలరు. సంస్థాన ప్రజలు ప్రత్యేకముగ తమ వికాసమునకు పాటుబడుటకంటె, అందఱు సమావేశమై అన్యోన్యానుభవముల వెలిబుచ్చుకొనుచు, అభివృద్ధి మార్గముల నరసి, ఒక కేంద్ర సంస్థమూలముగ పాటుబడుట యెక్కుడు శుభదాయకము. వారి ఆశయములు సిద్ధించుగాక!

కాంగ్రెసున కనుబంధముగ పారిశ్రామిక ప్రదర్శనము జరుగుట కిదియే ప్రథమము. ఈ ప్రదర్శనమున విదేశ వస్తువులకు కూడ స్థానమొసగుట సమంజసము; కొంతవఱకు ఉత్తమము కూడను. మన వ్యవసాయకులు, క్షుద్ర పారిశ్రామికులు (Small scale industrialist) చూచి, వానిలాభములు, వాడుక, దెలిసికొని, తాము ఉపయోగింపవలసిన పనిముట్లు, పరికరములు అనేకములీ విదేశవస్తువులలో నుండును. ఈ ప్రదర్శనము మన దేశీయ పరిశ్రమకారులు తమచే తయారగుచున్న వివిధ వస్తువులను విపులముగ ప్రదర్శించి, వాటి నాణ్యమును, చౌకదనమును, ప్రజలకు ప్రకటించిన తాము స్వయముగ లాభము పొందుటయే గాక, స్వదేశ పరిశ్రమలకును, వాణిజ్యమునకు ప్రోత్సాహము నొసగినవారగుదురు.

చిత్రకళా ప్రదర్శనము కూడ యీ సందర్భమున జరుగుచున్నది. దేశీయకళలు నానాటికి ప్రోత్సాహము లేమి, క్షీణించినవి. ప్రజలు రసజ్ఞతాహీనులయి, వీనినుపేక్షించి నిర్లక్ష్య దృష్టితో జూచుచు పాశ్చాత్య శిల్పములతో తమయిండ్లను నింపుచున్నారు. జాతీయ దుస్థితి యింతకంటె అధమమై యుండజాలదు. ఈ కళంకము బాప అబనీంద్రనాథ ఠాకూరు, నందలాల్బోసు ప్రమోద కుమార చాటర్జీ మున్నగు చిత్రకారులును, డాక్టరు కజిన్సువంటి లలిత కళా విమర్శకులును, యీ భారత చిత్రకళయందభిమానము, అభిరుచి కలుగ జేయుచున్నారు. వారి కృషికి ప్రదర్శనము తోడ్పడుగాక!

భారత దేశమందలి సకల ప్రాంతముల నుండి వచ్చి, సమావేశమగు ఈ యవసరమున సంగీతమహాసభ, సంఘసంస్కారమహాసభ, గ్రంథాలయ మహాసభ, వస్త్రాశేషధ

ర్శనసభ, ఆర్యవైశ్య మహాసభ, ఖాదీ ప్రదర్శనము, దక్షిణ ఇండియా నిరుద్యోగ మహాసభ, కిలాఫతు మహాసభ, దివ్యజ్ఞాన సమాజ సమావేశము మున్నగు ౩౦ సభలు జరుగుచున్నవి.

నిజాం రాష్ట్ర వాసులనేకులకీ సభలగూర్చి తెలియనే తెలియదు. కొందరికి వీనిగూర్చి అతిస్వల్పముగా తెలియును. ఈ సంస్థల ఉద్యమములగూర్చి పుస్తకములు చదువుటకంటె, స్వయముగ ఈ సభలకు పోయిన, వాని తత్వము విశదముగ బోధపడగలదు. నిజాం రాష్ట్రవాసులు పాలితుల మహాసభకు పోయి, యితర సంస్థాన పరిస్థితుల దెలిసికొని, తమ పరిస్థితులతో సరిపోల్చి భారతవ్యాధులను కారణములను పరిశోధించి, అభివృద్ధి మార్గముల నరయవలెను. యువకులు బ్రిటిషు ఇండియా యువకులతో సంప్రతించి వారి ఉద్యమములు, నడతలు, వాడుకలు నెఱుగవలెను; వైశ్యసంఘ సంస్కర్తలు ఆర్యవైశ్య సభకుపోయి అచ్చటివారి భావవైఖరి, కార్యక్రమము తెలిసికొని, వారితో సన్నిహిత సంబంధమేర్పఱుచుకొనవలెను; గ్రంథాలయాధికారులు గ్రంథాలయ మహాసభయందు పాల్గొని, నూతనపద్ధతుల దెలిసికొనవలెను; వాణిజ్యులు పారిశ్రామిక ప్రదర్శనమునకు తమ వస్తువులనంపియు, తాముపోయి, రాష్ట్ర పరిశ్రమలకు తగు ప్రచారము చేయవలెను. బ్రిటిషు ఇండియా అన్ని విషయములందును అభివృద్ధి మార్గముల బరుగెత్తుచున్నది. నిజాం రాష్ట్రము నకును అట్టి ఉత్తమ దశ రావలెనన్న మనప్రజలీ సభకేగి సంస్కార సూత్రములను, నిర్మాణపద్ధతులను, ప్రచారక్రమములును, కనుగొని అలవఱచుకొని, తదనుగుణముగ ప్రవర్తించవలెను. కాన రాష్ట్రవాసులనేకులీ సభలకు పోవుదురని మేము హెచ్చరించుచున్నాము.

ఆదిహిందూ సోదరుని వివాహము

గత ౧౮ డిసెంబరు ౧౯౩౭ శనివారము రోజు (ఆదిదరూల్‌షల్ఫ) మొంగలు పురమునందు శ్రీ యుత పాలల లక్ష్మయ్య గారికిని శ్రీమతి ఊర్మిళమ్మ గారికిని సనాతనహిందూ సంస్కారములు ననుసరించి వివాహము జరిగెను. సంస్కారము శ్రీ కేశవస్వామి భాగ్యరెడ్డివర్మ గారిచేత జరిపింపబడెను. మధ్యాహ్నమున మహోపాహారము లేక విందును కావించిరి. వివాహితులకు ఆచార్య గోపాలము సంతోషాంత ర్గంభీర్యము కల్గుటకై ఉపదేశించెను. ... సాహాయ్యమొసంగిరి.

ఇట్లు మనవిచేయుచున్న వధూవరుల పక్షమున,
ఎమ్. ఈశ్వర్ దాస్

స్థానిక వృత్తాంతములు

డాక్టరు హైదర్ నవాజ్ జంగు

ఇటీవల సి మెంటు కంగ్రెసు సమావేశమునందు పాల్గొనుటకై వెడలిన డాక్టరు హైదర్ నవాజ్ జంగు గారు బొంబాయినుండి వచ్చెసిరి.

ఉపాధ్యాయుల ద్వితీయ మహాసభ

హైదరాబాదు ఉపాధ్యాయుల ద్వితీయ మహాసభ నవాబు మెహదీయార్ జంగు గారి యాధిపత్యమున సిటీ కాలేజి భవనమునందు జనవరి మొదటి వారమున జరుగనున్నది.

ప్రభుత్వ సభాధ్యక్షులు

ప్రభుత్వ సభాధ్యక్షులగు మహారాజా సర్ కిషన్ ప్రసాదు గారు డిసెంబరు ౨౯వ తేదినాడు రాయచూరునకు వెడలనున్నారని తెలియుచున్నది.

జాతీయమహాసభ ప్రతినిధులు

చెన్న రాజధానియందు జరుగనున్న అఖిల భారత జాతీయ మహాసభకు పెక్కురు ప్రతినిధులు హైదరాబాదు, సికింద్రాబాదుల నుండి నిన్న నేడు వెడలిరి.

హత్యాపరాధకుడు పట్టుబడుట

ఇదివరకు ఉస్మానుగంజునందొక ఘోరహత్య జరిగియుండినని తెలిసి యుంటిమికదా! ప్రస్తుతము పేరక బాలయ్య అను వాడొకడు కల్వకుర్తి తాలూకాలోని, కినగరమునందు పట్టుపడెను. అపరాధి పరిశోధన మింకను జరుగుచునే యున్నది.

సాంఘిక సేవ

గతనెల నుండి కాచిగూడెము ప్రాంతములో ప్లేగు తీవ్రముగ వ్యాపించుచున్న సంగతి పాఠకులకు తెలిసియే యున్నది. వ్యవసాయాది కార్మిక దీనులకు దరిద్రముచే స్థలము మార్చుటకు వీలుకాకుండెను. ఆ బాల గోపాలము దానున్న విపత్తునుండి తప్పించుకొనుటకు దారిగానక తపించుచున్న సమయమున, స్వయం సేవకులగు శ్రీ భాజం నరసింహులుగారును, మరి కొందరు యువకులుచేరి ప్లేగు కమీషనరు గారికి, దీనుల తరఫున దరఖాస్తు పెట్టుకొని ప్రతిగుడిసె ౧౯కి రు ౩౹ చొప్పున నగదు చార్జితో ఖరీదు చేసికొని సుమారు నూరు కుటుంబముల వారికి అనుకూలము చేర్చిరి. ప్రస్తుతము సుమారు ౨౦౦ దీనులకు సామానులను చేర్చ రచించినట్లు మొన్నటి మునిసిపాలిటీవారి జనాభా లెక్కల వలన తెలిసినది.

రోగులను రక్షించుటకు చిన్నపై ... రము ... మరియు ... బాలికలకు విద్య ... టక పాఠశాల ... కుటీరము ... నిర్మించి ... ము రాధాస్వామి ... శ్రీ ... కాలక్షేపము జరిపి ... పారమార్థిక సేవొనర్చుచున్నారు. ముఖ్యముగా పరిశుభ్రత కొఱకు బోధించుచున్నారు. మరియు పట్టిమేలొనర్చునట్లు కొరకు సాయుబదు చు రోగులకు ధైర్యసాహాయ్యాదు లొసగుచు తమ కర్తవ్యము నిర్వహించు చున్నందులకు పురిజల స్వయంసేవకు లైనవారలకు శ్రీ బా నరసింహులు గారును, మరియు వారి అనుచరులు ధన్యవాదార్హులు.

ఇట్లు "శ్లోక్య"

మద్రాసు కాంగ్రెసు

కాంగ్రెసు నగరములో తిలక్ మంటపము

ఈ మంటప అలంకారములన్నియు పూర్తి కావచ్చినవి. దీనియందు నేటినుండి సభలు సమావేశము కానున్నవి.

కాంగ్రెసు అధ్యక్షునకు గౌరవము

కాంగ్రెసు దినమున అధ్యక్ష కోపన్యాసానంతరము శ్రీయుత శ్రీనివాస అయ్యంగారి ఛాయాపటము డా॥ అన్సారీ గారిచే బహిరంగ పరచబడి, అచ్చటనుండి ఊరేగింపుతో మహాజన సభకు గొంపోబడును.

విషయ నిర్ణయ సభ టికెట్లు

విషయ నిర్ణయ సభ ఏనాడు జరుగునో ఆనాడే సభాస్థలము యొద్ద టికెట్టు కొనదగును.

పోలీసు ప్రత్యేకకాగ్ర...

కాంగ్రెసు నగర ... (శ్రీ పురాల) చురుకుగా జరుగుచున్నవి. ప్రత ... బంట్రోతు కూడ కాంగ్రెసు వారమంతయు ద్యూటీలో నుండును. కాంగ్రెసునకు పోలీసువారు సహాయము చేయుట నిదియే ప్రథమ పర్యాయము.

యావద్భారత గ్రంథాలయ మహాసభ


పై మహాసభ కాంగ్రెసు మండపములో ౨౯వ తేది సాయంకాలము జరుగనున్నది.

అ. భా. పారిశ్రామిక ప్రదర్శనము

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము గత బుధవారము నాడు ప్రారంభమాయెను. కాంగ్రెసునకు అనుబంధముగ ఇట్టి ప్రదర్శనము జరుగుటకు కాంగ్రెసు చరిత్రలో నిదియే ప్రథమ పర్యాయము. ప్రతిష్ఠాపనలో రామకృష్ణ విద్యార్థిగృహము వారు, కోమటిచెట్లు వారి ఇనుపసెట్టెలు అద్భుతారి శిలా లోహ విగ్రహములు వేలాది ... ఖద్దరు ప్రదర్శనమునకే యావదాగమం దే ఒక ప్రత్యేక స్థల మొసంగబడినది. కాని ఈ ప్రదర్శనకు ఎట్టి ప్రాముఖ్యమునుగాని యొసగబడ లేదు.

వివిధ మహాసభలు

కాంగ్రెసు వారమునందు ౯ మహాసభలు జరుగును. అవి ... గమనించ వలయును. సంఘసంస్కార మహాసభ, ప్రాచ్యదేశ సేవాదళ మహాసభ, గాయక మహాసభ, ... మహాసభ, యువజన మహాసభ, మహిళా మహాసభ, హిందీ మహాసభ, జీవదయ మహాసభ, రచయితల మహాసభ, నిరుద్యోగుల మహాసభ, పాలితుల మహాసభ, దివ్యజ్ఞాన మహాసభ, గ్రంథాలయ మహాసభ మున్నగునవి.



గ్రామ సమాచారములు

ఖిలేషాపురము

(విలేఖరి)

పోలీసుకేసులు

ఇచట మహారాది ముడి ఈ నెలలో సుమారు [illegible] పోలీసు కేసులోయినవి పట్టీన్ల రిపోర్టులవల్ల తెలియవచ్చినది.

గ్రామపోరులు

ఇచట పాఠశాలకు గ్రామమధ్య భాగమున [illegible] [illegible] [illegible] మూల [illegible] యింకొక [illegible] ఉంచుట [illegible] [illegible] పోలిస [illegible] సులభముగా పంపులు తెరవేయ్యకొనుటకు సుం

జీవశక్తి మిక్కిలి కరా.
అట ప్రవహింప్రు సాత్రము
కాంతి కిరణములను
కాళీవంతములగు (విలేఖరి)

సుప్రసిద్ధ పరిశోధకులును శివాచారులును అగు శ్రీమాన్ మానవల్లి వేంకటరమణాచార్యుల వారిచేత నిజాం ఆంధ్ర రాష్ట్రమునందు గావించబడిన చరిత్ర పరిశోధనములను [illegible] కొరకు నాటక యమునకు సన్మాన మొనరించుటకు శ్రీ ప్రభవ సంవత్సర మార్గశిర శుద్ధ సప్తమీ శుక్రవారము నాటి మధ్యాహ్నము ఎక్కువగా [illegible] మహబూబియా ఆంధ్రభాషా నిలయమునందొక సభ గావింపబడినది. ఆ సభకు పండితులును వ్యాపారులును [illegible] బౌతులును సభను మిక్కిలి జయప్రదముగా కొనసాగించిరి. మహా రాజ శ్రీ మాదిరాజు లక్ష్మీనారాయణ రావు పంతులుగారు యాజమాన్యమున శ్రీమాన్ ఆచార్యులవారు తమ చరిత్ర పరిశోధనము యొక్క ప్రాముఖ్య ఫలితమును వివరించుచు ఆంధ్ర రాజుల యొక్క కవులయొక్కయు ప్రభావమును చాటి [illegible] [illegible] స్మరించి సభికుల నానందపరులను గావించిరి. శ్రీయుత మాడపాటి రామచంద్రరావు బి. ఏ. గారు మొదలగు విద్వాంసులు ప్రాముఖ్యము చరిత్ర విశేషములను నేటి వరకు వ్రాసి [illegible] వివరించిరి. పదప మహారాజ శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారు మొదలగు ప్రాంతీయ [illegible] సమర్పించిన సన్మాన పత్రిక ఆచార్యుల వారికి సభ్యులకరతాళధ్వనులతో అధ్యక్షులచేత [illegible]. ఆ సమయమున అధ్యక్షులచేత సన్మాన [illegible] జాం [illegible] ప్రకటిత [illegible] చరిత్ర [illegible] ప్రత్యేక [illegible] చిరస్మరణీయమొనరించిన కాకతీయ ఆంధ్ర సామ్రాజ్యముయొక్క చరిత్రను సంపూర్ణముగా సంగ్రహించి ఆంధ్ర జాతిని అభ్యుదయమార్గమున నొందించుటకు తగిన గ్రంథమును ప్రకటింపవలెనని వివరించిరి.

శ్రీమాన్ ఆచార్యులవారు తమకొసంగిన ౧౧౧ రూపాయలను పరిగ్రహించి కవిసంఘమునకు [illegible] ఈ కాలమున ఈ విధముగా తమ [illegible] ఎట్టి తమ [illegible] తమ [illegible] [illegible] గౌరవించవలెనని కలిగినవియు, వాని [illegible] శాసనములు మొదలగు పట్టణములలోని ౧౨౦ శాసనములను [illegible] కాకతీయ మహేశ్వరము, వరంగల్లు మొదలగు ఆంధ్ర రాజధానుల పరిశోధించి ఇతిహాసముల తాము నిజాం ఆంధ్ర దేశమునందు సంపాదించిన [illegible] జతపరచి సర్వాంగ సుందరముగ సోదాహరణముగ కాకతీయ ఆంధ్ర సామ్రాజ్య చరిత్రను వ్రాసి యిచ్చెదమనిరి. కాకతీయుల సాంఘిక ఆర్థిక [illegible] పద్ధతులను సంపూర్ణముగా వివరింతుము. 1/8 క్రౌను సైజున 200 పుటలలో గ్రంథమును ముద్రించి రెండవదియగు సంవత్సరమునకు [illegible] భగవానుని అనుగ్రహ బలమున [illegible] కలవని సహజ మధురము [illegible] వారి [illegible] వాక్యములలో ప్రకటింపబడి [illegible] సభ్యుల విశ్వాసమును చూరగొనిరి.

ఈ సమయమున ఆచార్యులవారు మరియొక విశేషమును సభ్యులకు తెలిపి వారి యానందమును బలపరచిరి. ఆంధ్ర విశ్వవిద్యాలయము వారి తరఫున తాము ఆంధ్ర చరిత్ర పరిశోధనమునకు నియోగింపబడి యుంటిమనియు, ఆ ప్రకృత గ్రంథనిర్మాణమునకు మిక్కిలి సహకారి యగునని సెలవిచ్చిరి.

ఆంధ్ర చరిత్రాన్వేషణమునకై హైదరాబాదు ఆంధ్ర పరిశోధక సంఘమువారు మిక్కిలి కృషి చేయుచున్నారు. ప్రముఖులు శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు, [illegible] విధములగు రమారమి 200 తామ్రశిలా శాసన ప్రతులను, అనేక అముద్రితములగు [illegible] గ్రంథములను సేకరించియున్నారు. ఈ సందర్భమున శ్రీ ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు ప్రత్యేకముగా ప్రయత్నించక పరిశోధక సంఘమువారితో చేయి కలిపి పరిశోధనము చేయుచున్నచో [illegible] ప్రయత్నము యథార్థము కాగలదని మా విశ్వాసము. నిజాం ఆంధ్ర రాష్ట్రమునందు ఏ ప్రాంతములు పరిశోధింపదగినవో, ఎట్టి కొత్తశాసనములు ఏ ప్రాంతములయందున్నవో మొదలగు విషయములు సమగ్రముగా తెలిసియున్న పరిశోధక సంఘమువారి సలహాలను పొంది విశ్వవిద్యాలయమువారు కార్యోన్ముఖులగుట శ్రేయస్కరము. ప్రత్యేక వ్యక్తులచే సమస్తము చేయబడుచున్న పరిశోధన కార్యముకు సోదరాంధ్ర సహాయము [illegible] నిజాం ఆంధ్ర [illegible] [illegible] సంఘ సహాయము లభించునని ఆశించినవి కాగలవు. ఈ విషయమున విశ్వవిద్యాలయముల గాని, పరిశోధక సంఘముయొక్కగాని, నిజాం ఆంధ్రజన కేంద్ర సంఘముయొక్కగాని సలహాలను కోరుచుంటిమి నమ్ముచున్నాము. పై విధముగా దేశీయులును, సోదరాంధ్రులును సర్వవిధముల యథాశక్తిచే చేయి కలిపి పనిచేసినచో ఆంధ్రులయొక్క సంపూర్ణచరిత్రము వెల్లడి జాతిభవిష్యత్తునకు పునాది [illegible] ప్రత్యేకముగా [illegible].

వింతలు విశేషములు

దొంగనముల గృహము

సెట్టినూర్ నగర మెకరికాలో నొక పత్రికల వలన నొక గృహము నిర్మించు కొనినాడు. ఇంటిలో నిత్యము పనుపు [illegible] కాగితముతో చేయబడినది, కప్పుకూడ పత్రికలతో కాగితపుదే. ఇంతకు పూర్వము కాగితము లతికి వస్తువులు చేయుచుండిరి. ఈ జట్టు దేశమునందు కాగితము కరగించి తయారు చేసిన యిటికలవు. ఈ గృహము పీరికెంత యెండ వానలకు మన్నికయు మూలగా నుండుటయే గాక సౌఖ్య ప్రదముగా నున్నదట.

అమూల్యమైన ప్రచారక సంఘము పత్రిక

లండన్ నగరమునందు "న్యూస్ ఆఫ్ దివరల్డ్" (ప్రచార [illegible]) [illegible] వారపత్రికను ప్రస్తుతము [illegible] ప్రతులు కలవు. [illegible] [illegible] ప్రత్యేకముగా [illegible] [illegible] [illegible] ప్రపంచమున [illegible] [illegible] పత్రిక లేదు. [illegible] [illegible].

బాలుని సహసము

అమెరికాలో [illegible] [illegible] అగ్ని సంస్కారము జరిగినచు బాలుని [illegible] [illegible] చేసినాడు. ఈ [illegible] [illegible] నిప్పు చల్లార్చువారు [Fire Brigade boys] ధరించెదరు. ఎంత అగ్నియుండినను నీరుకట్టె [illegible] యము కలుగదు.

[illegible] మహారాష్ట్ర [illegible] యొక్క పరిషత్తు

తీర్మానములు

బిరారు ప్రాంతములోని [illegible] నగరమున సమావేశమైన మహారాష్ట్ర బ్రాహ్మణ పరిషత్తునందు అంగీకరింపబడిన తీర్మానములు.

౧

ఇతిహాసాచార్య రాజవాడే, మహేశ్వర్ భానే, జాతీయ విద్యాలయముకు [illegible] [illegible] సాహిత్యసేవా సీతారాం పంత్ దామలే, నాగపుర వాసియగు పండిత్ ధర్మభూషణ [illegible] ప్రహ్లాద శాస్త్రి మూర్తి జాపూర్ కర్, [illegible] మరణము వలన బ్రాహ్మణ సంఘమునకు కలిగిన నష్టమునకీ సభవారు విచారపడు చున్నారు.

౨

బ్రాహ్మణులందరును శాస్త్రోక్త రీతిగా

౧. స్నానము, సంధ్యా వందనము, వైశ్వదేవము, బ్రహ్మయజ్ఞము మున్నగు నిత్యకర్మలను, శ్రాద్ధము, శ్రావణి, ఉపనయనము మున్నగు ప్రధాన కర్మలను ఆధునిక ఇంకను మార్పుమెనిన జరుపుచుండవలయును.

౨. పై కర్మల నాచరించుటలో సహయోగి పరజ్ఞానము ప్రతివ్యక్తి యందు సంపాదించవలయును.

౩. బాలుర ఉపనయనము అయిన పిమ్మట, వారికి సంధ్య, పురుష సూక్తము, [illegible], భోజనవిధి, ఇత్యాదినిత్య కర్మలు నేర్పవలెను. ఈ కార్యము తప్పకూడదు.

౩

సంస్కారము

౧. బ్రాహ్మణులలో జరుగుచున్న ఉపనయన వివాహాది సంస్కారము లన్నిటిలోను ధర్మసంభావన, పౌరోహిత్య ద్రవ్యము, ధర్మాదాయము, దక్షిణ మున్నగు వానిని ప్రపంచమునకు ఉత్తేజకరముగను, పోషణ ప్రదముగను మంచి విధమున సంస్కరించవలయునని ఈ సభవారు బ్రాహ్మణులకు ప్రార్థించుచున్నాము.

౨. పై సంస్కారములలో అడంబరము, భోజన బాహుళ్యము, వరశుల్కము, లాంఛనములు మున్నగు అముఖ్యములగు వాని మూలమున కొలహారణము ద్రవ్యహారణము కలుగకుండ చేయవలయును.

(సశేషము.

రెడ్డు క్షత్రియులు

—

డిసెంబరు [illegible] శుక్రవారమునాడు శ్రీమత్ప్ర[illegible] మహారాజ రాజశ్రీ వి. ఎ. వరస్వామి న్యాయమూర్తిగారు రెడ్డి హాస్టలులో "రెడ్డి చరిత్రము" ను గురించి యుపన్యసించిరి. అందలి ముఖ్య విషయములు దిగువ వ్రాయుచున్నాము.

ఈ దేశమందు నుండువట్టి హిందూ ప్రజలలో 1 ఆర్యులు, 2 ద్రావిడులు, 3 అనార్యులు, అని యిట్లు మూడు విధములుగ విభజించవచ్చును.

ఆర్యులనగా నియమము పూర్వ షట్క[illegible]ము [illegible] 6—26, యందు ఆర్యః—ఈశ్వరపుత్రః ఈశ్వరపుత్రులని వ్రాయబడి యున్నది. రెండవ యర్థము [illegible] మేమన్నవ "హాని సన్మార్గాలంకార [illegible]" స్పష్టముగ నున్నది. ఇట్లుండగా [illegible] "ఆర్యం అరణీయం సర్వైర్గంతవ్యాం" అని యర్థము వ్రాసియున్నారు. అనగా "సమీపించ తగినవాడు" మరియు "సర్వ జనులచే పొందబడెడు వాడు" అని మనకిపుడు తెలియుచున్నది.

1 ఆర్యః ఈశ్వరపుత్రః నిఘంటు, వ్యా, ష, 6. 26
2 ఆర్యః ఆరాత్ యాతః యాతిత్వార్యః
3 ఆర్యాః, [illegible] 1, 618
4 ఆర్యా [illegible] కర్తవ్యం [illegible] 34 9
5 ఆర్యాయ [illegible] కృతే [illegible]
6 ఆర్యావర్తే [illegible]

అని యిట్లుగ తెలియబడు చున్నది.

ద్రావిడులు ద్రావిడులు అనగా "ద్రవిడ" [illegible] ధాతువునుండి ద్రావిడశబ్దము పుట్టుచున్నది. ఆ [illegible] పరుగెత్తు వారని యర్థము. ఈ ద్రావిడులే దక్షిణ దేశవాసులని తెలియుచున్నది. మరియు ఈ ద్రావిడులే శ్రీమద్రామాయణమందు వర్ణింపబడిన వానరులై యున్నారు. ఇట్టి వీరి సంతతియే మన [illegible] తెలుగు ఆర్యులయొక్క సహవాసము వలన మహోన్నతులైనట్టు [illegible] యున్నారని మిస్టరు ఆర్. స. దత్తు వ్రాసినవాక్యము 62వ పేజీయందలి ఈ క్రింది వాక్యములవలన తెలియబడు చున్నది. అదెట్లన్నను "మిగిలిన ప్రజలలో [illegible] దక్షిణ దేశ వాసులలో నార్యరక్తము [illegible] నున్నది. మరియు మద్రాసు రాజధానిలో బ్రాహ్మణులు మిశ్రమ జాతివారై యుండినను [illegible] బ్రాహ్మణ్యత్వ స్థానము న్యాక్రమించుట [illegible] కారణము కావచ్చును. అది ఎట్లన్న క్రొత్తగా వచ్చిన పూర్వికులకు మతావేశము హెచ్చు [illegible] యిట్లుగ తెలియుచున్నది. అయినను మన మందరము ఆర్యులలో చేరిన వారమని యే చెప్పుచున్నాము.

ఈ దినమున్న రెడ్లకు మొట్టమొదట నొక తెగ వారుగనుండి గుణకర్మ విభాగములను చాతుర్వర్ణ్యము వారైరట్టు ఈ క్రింది ప్రమాణము వలన తెలియుచున్నది. అదెట్లన్నను, ఈ విషయము మహాభారతము మోక్షధర్మము భృగుభరద్వాజ సంవాదములో "శ్లో॥ అసృజత్ బ్రాహ్మణానేవ పూర్వం బ్రహ్మా ప్రజాప తీన్ ఆత్మతేజోభి నిర్వృత్తాన్ భాస్కరాగ్ని సమ ప్రభాన్ 1 న విశేషోస్తి వర్ణానాం సర్వం బ్రాహ్మమిదం జగత్, బ్రహ్మణా పూర్వ సృష్టం హి కర్మభిర్వర్ణతాం గతమ్ ॥ 2 కామభోగ ప్రియా స్తీక్ష్ణాః క్రోధనాః ప్రియ సాహసాః, త్యక్త స్వధర్మా, రక్తాంగాస్తే ద్విజాః క్షత్రతాం గతాః ॥ 3 గోభ్యో వృత్తిం సమాస్థాయ పీతాః కృష్యుప జీవినః స్వధర్మం నానుతిష్ఠంతి తే ద్విజా వైశ్యతాం గతాః ॥ 4 హింసానృత ప్రియా లుబ్ధాః సర్వ కర్మోప జీవినః కృష్ణాః శౌచ పరిభ్రష్టా స్తే ద్విజాః శూద్రతాం గతాః ॥ 5 ఇత్యేతైః కర్మభిర్వ్యస్తా ద్విజా వర్ణాంతరం గతాః ధర్మో యజ్ఞక్రియా చైషాం నిత్యం న ప్రతిషిధ్యతే ॥ 6 వర్ణాశ్చత్వార ఇత్యేతే యేషాం బ్రాహ్మీ సరస్వతీ విహితా బ్రహ్మణా పూర్వం లోభా త్వజ్ఞానతాంగతాః 7 అను మొదలగు శ్లోక ప్రమాణములచే తెలియుచున్నది. గ్రంథ విస్తర భీతిచే చెప్పమైతిమి.

ఇట్లు గుణకర్మ విభాగములచే జనించిన వర్ణాశ్రమ ధర్మములు కలియుగములో శిథిలమని పురుషులు అశ్వమేధ యజ్ఞంబను జరిగినదని యే చెప్ప వచ్చును. అశ్వమేధ యజ్ఞమునకు బూర్వము శిథిలమని దినములలో నొక సమష్టి జాతి ఆయనను గుణకర్మ విభాగరీత్యా వర్ణోత్పత్తి నిదానాది జాత్యుత్పత్తి ధర్మములు మొదలగు సారము పొందిరి అని మొదలు [illegible] ఆయను జను చున్నది. ఈ విషయము "[illegible]" యను గ్రంథమందు సవిమర్శ చేయబడియుండ వలసిన "జనార్ధ ప్రకాశిక" మూడవ భాగమందును తెలియుచున్నది.

ఇట్లుగ జాత్యుత్పత్తి వర్ణాశ్రమ ధర్మ విభాగమే [illegible] ప్రస్తుత కాలమందరని మనము యెంచు ఈ రెడ్డి వంశజులు క్షత్రియులై యున్నారని యే నుడువు చున్నాము. అదెట్లన్నను శ్లో॥ [illegible] పంచాలకు మిత్రాక్ష శీర్షం [illegible] భోజ్యాన్నా యజ్ఞవ్యాసం నివేదయేత్ ॥ అని పరాశరస్మృతి శ్లోకము బట్టి ఈ [illegible] గోపాలాదులు సద్భావ్య ప్రతిరూపు యుండినప్పుడు ఇట్టి వర్ణాశ్రమములచే వేరు గాను నట్టి రెడ్డివారు యీ వర్ణాశ్రముల కన్నను శ్రేష్ఠులైన వారుగా నుండవలయును. ఎప్పుడైనా లోకములో ఎక్కువ వారుగనుండువారిచే సేవించుట సర్వసామాన్యమై యున్నదిగదా! అందువలన ఈ రెడ్డివారు యీ క్షత్రియులై యున్నారని చెప్పుచున్నాము.

ఇందులకు "రెడ్డికుల నిర్ణయచంద్రిక" లో మా చే వ్రాయబడియున్న మా యభిప్రాయమును జూచినచో ఈ విషయము చక్కగ బోధ్యమగుచున్నది. సంస్కృతమునందు రచియింపబడియున్న "జనార్ధ ప్రకాశిక, ప్రచ్ఛాదనపట నిర్ణయము, ఆంధ్ర క్షత్రియులు" ఈ మొదలగు గ్రంథములను జూచినచో చక్కగ బోధ్యమగుచున్నది. మరియు రెడ్డియొక్క బిరుదు గద్యములనుబట్టి జూచిన వీరు క్షత్రియులని బోధ్యమగుచున్నది. అదెట్లన్నను, "స్వస్తిసకల గుణగణాలంకార, మండలీకుల మానకార, వసుధ చూడాకార, విశ్వవిశ్వంభరాధీశదక్ష, దక్షిణ భుజాదండ, జగన్నాథక [illegible], అర్థ ప్రత్యర్థి హేమాద్రి చోళ, [illegible] ఘనరథ, ప్రజాపరిపాలనాధ్వరీణ ఆనూన [illegible] నారాయణ, వీర నారాయణ, భుజబలభీమ, కోదండరామ, అపరిమిత భూదాన పరశురామ, అనేక నగరోద్ధరణ ప్రతిష్ఠాపన, సంగడి[illegible] బహువిధారామ జగదవాలక రాయమూరిపుర విభాళ, అనవరత ప్రకాశిత [illegible] సోమ, శ్రీపర్వత[illegible] [illegible] నిర్మిత సోపాన, దిక్కాంతా మనోహర కీర్తి [illegible] మహా మాన, కుంతీ[illegible] కావేరీ [illegible] క్రీడా వినోద, [illegible] పృథివీరాజ, [illegible] రాజ [illegible] ప్రసన్న [illegible] కళ్యాణ [illegible] సిత్య [illegible] తిపురవర [illegible] ఘుటిక [illegible], [illegible] గోసహస్ర దానముల సమర్పించు [illegible] [illegible] మాన, [illegible] [illegible] ఖండన, మన్మథ [illegible], [illegible] అమరేశ్వర, [illegible] దత్త [illegible] ప్రబంధకుండు, [illegible] గోపాల [illegible] కావేరీ [illegible] [illegible] సత్యాసేక [illegible] [illegible] [illegible] [illegible] బలరిపుసేనా సాధక [illegible] [illegible], దేవదత్త శ్రీపాద పద్మారాధక, ఇత్యాద్యనేక [illegible] శ్రీమదన దేవరా రెడ్డిగారు." అను వాక్యములవలన తెలియుచున్నది.

ఈ రెడ్డివారితో క్షత్రియులకువారు సంబంధ బాంధవ్యములు చేసినట్లు [illegible] [illegible] [illegible] రెడ్డి [illegible] [illegible] యనేక శాసనముల వల్లనున్ను తెలియుచున్నది.

అయినప్పటికి కలియుగములో క్షత్రియులందున్ను [illegible] శాస్త్రముల [illegible] [illegible] అయ్యె వారల్ యనేక [illegible] [illegible] విద్యారణ్యుల [illegible] మరియు శ్రీమదాంధ్ర మహాభారతము మొదలగు గ్రంథములవల్లనున్ను, మరియు అనేకములైన పల్లవ [illegible] చాళుక్య రాష్ట్రకూటులచేత శాసనములవల్ల తెలియుచున్నది. ఇంతియేగాక [illegible] కాకతీయులచేత శాసనములవలన కూడా తెలియుచున్నది.

ఇప్పటిలో మేము కుంటూరు కృష్ణా గోదావరి జిల్లాలయందు గొన్ని గ్రామములలో రెడ్డు క్షత్రియులని యిట్టి యుక్తులను [illegible] చెప్పినచిత్రతో ప్రచురింప జేయుచున్నాము.

—

అంబాల

(స్వకీయ విలేఖరి)

మొహాతెమీం సా॥ తాలీమాతు గారి

ఆగమనము

బహమన్ ౧౭వ తేది ఆదివారమునాడు నవాబ్ షంషద్దీను ఖాన్ సా॥ బి. ఎ. బి. టి. మొహతెమీం తాలీమాతు జిల్లా కరీంనగరం గారు పర్యటనార్థమిచ్చటికి విచ్చేసియున్నారు. ఇచ్చటి పాఠశాలలను వీక్షించిన తరువాత ౧౮వ తేదిన కొనిపర్తి [illegible] బయలుదేరని తెలియుచున్నది

కళావంతుల సంస్కరణము

ఈ సంస్కరణ ప్రచారము గడచిన ౧౯౨౬, ౧౯౨౭ సంవత్సరములను మిక్కిలి యుత్సాహముతో జరిగి కొంత యుపయోగము, పేరక్ ఫలమును బొందిన దనుట మిగుల శ్లాఘనీయము. అదియును గాక ముందునకును మరింత యుత్సాహముతో, మిక్కిలిగా యితర సాంఘిక సోదరుల సహాయమునను సంస్కరణము మిక్కిలి యుద్రేకముతో సాగించి కృతార్థులయ్యెదరని నమ్ముచున్నాము.

ముఖ్యముగా ముందు జరుపవలసిన విషయములను కొన్నిటిని సూచించ సాహసించినందులకు మన్నింతురు గాక: ౧ యీ జాత్యోద్ధరణకై మరింత ప్రచారము సలుపుట ముఖ్యావసరము. ౨ మనలోను స్త్రీలనేకులు త్యాగశీలురు గలరని నొక్కి చెప్పుటకు నెమదియును. పురుషులకన్న స్త్రీలే, లోలత్వమునను మాధుర్యమునను స్వీకరించియున్న స్త్రీ లోకమునకు బోధించుట మిక్కిలి యుపయుక్తకరముగాన, అట్టి విశాల హృదయులు. త్యాగశీలురు ముందంజవేసి సాంఘిక ప్రచారము సలిపినచో సంస్కరణ మరింత యభివృద్ధినొంది పూర్తి ఫలమొసంగ గలదని నమ్ముచున్నాము. ౩ పురుషులకు యీ అవమానమును బాపుకొనుటకును, భావి సంతతి యవమానమును నిర్మూలించుటకును "భూస్వామి, గాలిచేత గొనిరాబడిన విత్తనము తన క్షేత్రమందు ఫలించిన యాపంట భూస్వామికే చెందునను, పరాశర స్మృతిలో ౮ అధ్యాయమున, ౧౫ సూత్రము ననుసరించి, మన జాతి స్త్రీలకు యితరజాతి పురుషుల వలన కలిగిన సంతానమును ఆయా జాతివారికే చెందునట్లు చేయుటయే యుచితమని నమ్మకము:— ౪ ఆంధ్రదేశ కళావంతుల సంస్కరణ సంఘమువారు, నిజాము రాష్ట్రములో తెలంగాణామును తమ యాంధ్ర దేశమని గ్రహించి, యీ నిజాము రాష్ట్రమునను సుమారు ౧౦ వేల మంది కళావంతులున్నను వారిలో గల స్వల్ప సంఖ్యగల వారు యుత్సాహ పూరితులై స్వసంఘాభివృద్ధికై పాటుపడుచున్నారు గాన, వారికి తమ యుత్సాహమును, తోడ్పాటును కలిగింపజేసి నిజాము రాష్ట్రమునను స్వసంఘాభివృద్ధికై ప్రయత్నించెదరని నమ్ముచున్నాము.

౫ యితర జాతులవారి సానుభూతియు, సహాయమును మన సంఘ సంస్కరణకు మిక్కిలి స్వల్పముగా నున్నది గాన వారును అనగా అన్ని జాతులవారును, యీ సాంఘికాభివృద్ధియే తమ భావ్యాభివృద్ధియనియు, తమ జాతి యౌన్నత్యమును యీ కళావంతుల సంఘ మభివృద్ధియందే యాధారపడి యున్నదని నమ్మి మిక్కిలిగా యీ సంస్కరణకు తోడు రాగలరని నమ్ముచున్నాము.

యట్టి సంస్కరణమునకును సంస్కర్తలకును నానాము ధిక్కించి సంస్కరణ మరింత యుత్సాహముతో కొన సాగునట్లు సర్వేశ్వరుడు దీవించు గాక —

ఇట్లు
విధేయుడు
[illegible]

గ్రంథస్వీకారము

౭౫ [illegible]

గ్రంథకర్త సుగుడక్ సింగుగారు. చరుక్ గోలిగూడ హైదరాబాదు దక్కను వాల వీకవిద్యాప్ర లపు ౮ అణాలు. ఇతరులకు ౧ రూపాయి.

ఈ చిన్ని గ్రంథము ఉర్దూ భాషలో వ్రాయబడినది. ఇందు హస్త పరిశ్రమలను గురించి వ్రాయబడినవి. ఈ పుస్తకములో, ఎలెక్ట్రిక్ బ్యాటరీ చేయు విధము, వెండిపై బంగారు నీరు పోయుట, [illegible] డిని, శుభ్రపరచి, రాగిని, అతికించుట, శుభ్రపరచుట, శరీరమునకుపయోగించు సబ్బులను, వస్త్రముల శుభ్రముచేయు సబ్బులను అనేక విధములవి చేయుట, మసి, (సిరా,) రెండు విధములవి తయారుచేయుట, గంధకపు స్నానము చేయుట, మున్నగు విషయములను గురించి వ్రాసియున్నారు. ఈ వస్తువులను ప్రతివాడును తనయింటిలో స్వల్ప వ్యయముతో తానే చేసికొని లాభము పొందవచ్చును. ఇందలి పరిశ్రమలెట్లు సులభ గ్రాహ్యముగా చూపింపబడినవో యీ క్రింది యుదాహరణమువలన విశదమగును.

మసి (సిరా) చేయుపద్ధతి

౫ ౧ తులములు బాగుగా నూరి ౧ సేరు నీరులో కలిపి యొక బగోనాలో యుడికించుము. బాగుగా ఉడికిన పిమ్మట ౧౫ మాసములు పటికి నాసలో వేయుము. పటికి నీటిలో కరిగిన తర్వాత ఊదారంగును, (ఆకాశవర్ణము) నేరదు పండు వర్ణప్రరంగును (బాము సిరంగు) దానిలో కలుపుము. కొనినంతయు పిమ్మట కొంత గరిటెతో కలుపుము. చల్లబడిన తర్వాత సిరంగును వడియబోసి సీసాలో పట్టి పెట్టియుపయోగింపుము.

తక్కిన క్రియలన్నియు నిటులే సులభముగా జూపింపబడినది. గ్రంథకర్తగారు తమ యుపోద్ఘాతములో తన పరిశ్రమలకు పరీక్ష యొక్కటే తాము కోరుచున్నారు,

ఇట్టి గ్రంథములు మన దేశములో నరుదు. గురుదత్తు సింగుగారీ గ్రంథమును వ్రాసి దేశమునకు చాల యుపకారము చేసియున్నారు. గ్రంథాలయములు, మున్నగు సంస్థలును హస్త పరిశ్రమలయందు అభిరుచి గలవారందరును యీ గ్రంథమును సత్యముగా చూడవలసినది.

దోమకొండ

ఇది దోమకొండ సంస్థానమునకు ప్రధాన స్థలము. తెలంగాణ స్టేషనునకు సుమారు రెండు మైళ్ళ దూరమున నున్నది. గ్రామమునందంతటను రోడ్లు గలవు. సంస్థానము వారిచే నడుపబడుచున్న ఒక ప్రైమరీ పాఠశాల కలదు. గ్రామముయొక్క జనసంఖ్యను బట్టిచూడ ఇచట నొక మిడిలిస్కూలుండుట యత్యవసరమని తోచును. శ్రీ రాజాగారి యాస్థానమునను, గోలకొండ, సుజాత, మొ॥ ఆంధ్ర పత్రికలు వచ్చుచున్నవి. శ్రీ రాజాగారి వంటి విద్యాప్రియులకు గ్రంథాలయము విషయమై శ్రద్ధగా నాలోచింప నక్కరలేదు.

సోమవారమునాడు సంతసాగును చుట్టుముట్టు గ్రామాలనుండి వర్తకులు వచ్చెదరు. ఆస్థాన పండితులగు బ్ర॥ శ్రీ పెదమట్టి రాజేశ్వర శాస్త్రిగారు గ్రంథాలయ సోపానా ప్రయత్నములు చేయుచుండు గాక యని ప్రార్థించుచున్నాము

[illegible]

రాయలు కమిషను బహిష్కారము

బొంబాయిలో సభ

బొంబాయిలో నవంబరు ౧౭ తేదీని రాయలు కమిషను బహిష్కారము గూర్చి [illegible] సరోజిని నాయుడుగారి అధ్యక్షత క్రింద గొప్పసభ జరిగెను. ఇది పెద్ద సభ. శ్రీ జిన్నా గారు, శ్రీ జయకరు గారు ఇండిపెండెంటు లేబరు పార్టీ కార్యదర్శులు యీ సభలో ఉపన్యసించిరి.— ఇండియా రాజ్యాంగ విధానమును భారతీయులే నిర్ణయించవలెను. [illegible] బ్రిటిషు పార్లమెంటువారు నిర్ణయించ [illegible] బ్రిటిషు కార్మిక పక్షమువారు నిస్పృహాక్రాంతులగు గలిగియున్నారు. భారతీయులందరును పార్టీ కార్యక్రమములను విడచిపెట్టి త్యాగబుద్ధితో జాతీయాభివృద్ధి విషయమై వివిధ పక్షములవారికి సమ్మతమగు నంగీకారమగు అత్యధిక సంధి షరతులను నిరూపించవలసి యున్నది. అట్టియెడ భారతీయుల స్వరాజ్యము సాధించుట కట్టి యభ్యంతరము ముందెను ఎవ్వరును పెట్టజాలరు. ఇంగ్లాండు ఇండియా పైనగాని ఇతర దేశముల పైనగాని అధికారము చెలాయించవలెనని కార్మికులు కోరుటలేదు. భారత దేశమునకు ఏ పక్షమువారును స్వాతంత్ర్యము తెచ్చియియ్యరు. భారతీయులు స్వయముగా సంపాదించుకొనవలెను.

బీహారు, ఒరిస్సా మహమ్మదీయుల బహిరంగ సభ

పాట్నాలో డిశంబరు ౧౫ వ తారీఖున రాయల్ కమీషను గూర్చి బీహారు ఒరిస్సా మహమ్మదీయులు తమ యభిప్రాయమును నిర్ణయించుటకై ఈ నెల ౧౫ వ తేది పాట్నాలో సభచేసిరి. రాష్ట్రములోనుండి అనేకమంది మహమ్మదీయులు సుమారు ౪ లేక ౫ వేలు సభకువచ్చిరి సర్ ఫకీరుద్దీనుగారి సభకు అగ్రాసనాధిపత్యము వహించవలసినదిగా కోరబడిరి. ప్రస్తుత దేశ పరిస్థితుల ననుసరించి రాయల్ కమీషను బహిష్కారము కొనసాగింప జాలమనియు, అవివేకమనియు, దేశక్షేమ భంగకరమనియు, ముఖ్యముగా మహమ్మదీయ సంఘ క్షేమ భంగకరమనియు ఈ సభవారు తీర్మానించిరి.

బీహారు రాష్ట్రీయ ముస్లిము సమితి

బీహారు రాష్ట్రీయ ముస్లిం సమితివారు రాయల్ కమీషనును బహిష్కరించవలయుననియు శాసన సభ్యులు ఏవిధమైన సహాయమును కమీషను విచారణకై ఒసంగ రాదనియు తీర్మానించిరి.

మధ్య పరగణాలు

మధ్యపరగణాలయందు గల హిందూస్థానీ [illegible] స్వరాజ్య పార్టీ సభ్యులు ౧౮ కలరు. వారు నాగపూరులో, ౧౫ జిల్లా సంఘములవారు రాయలు కమిషను బహిష్కారము చేయుటకు తీర్మానించిరి. ఒక్క జిల్లావారు మాత్రము త్వరలో సభ జరిపెదరు.

బొంబాయి కార్మిక పక్షము


బొంబాయిలో, డిశంబరు ౧౫ తేదీని కార్మిక [illegible] అధ్యక్షత క్రింద నొక్క సభ జరిగి సైమను కమిషను బహిష్కారమునకు [illegible] సహాయకర్తృత్వమును వహించుటకు తీర్మానించిరి. [illegible] అధ్యక్షత క్రింద జరిగిన సభలో మునిసిపల్ కార్మిక సంఘమువారు రాయలు కమిషను బహిష్కారమునకు అనుకూలముగా తీర్మానించి యున్నారు

ప్రభుత్వావసరములు పూర్తిజేయును.

ప్రపంచమం దన్ని సంస్థలును డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లను ఉపయోగించును. జమైకాలోని కింగ్స్టనునందును, బొంబాయినందును, దక్షిణాఫ్రికాలోని కేపుటౌనునందును. తపాల శాఖ వారును ఆస్ట్రేలియా నందలి ఇతర ప్రభుత్వ శాఖలును ఈ బండ్లను వాడెదరని చెప్పిన తక్కువయే.

బలమైన ఫ్రేములును, స్ప్రింగులును, బలమైన ఇతర భాగములును నుండుటచే చాల ప్రయోజనకారియని మీకే తెలుపదును. అందఱును ఇతర రకముల బండ్లకన్న డాజు బ్రదర్సు కమర్షియల్ బండ్లు చాల మేలైనవియును, తక్కువ వ్యయముగలవియు, అని చెప్పెదరు.

ఇతర వివరములు కోరువారును, ధరలు తెలుసుకొనువారును, దిగువ విలాసమునకు వ్రాయవలయును.



Meets Government Specifications

Hundreds of public institutions throughout the world employ Dodge Brothers Commercial Cars. The Post Offices at Kingston, Jamaica; at Bombay, India; at Capetown, South Africa; and several government departments in Australia—to mention only a few.

Deep, heavy channel frames, reinforced all-vanadium springs, ample body dimensions, the prodigal use of fine alloy steels and drop forgings—all tell a story of exceptional efficiency. All tell why Dodge Brothers Commercial Cars render better and more economical service than most light trucks of much larger *rated* capacity.

Dodge Brothers Screen Commercial Car - - -
Dodge Brothers Touring Car - - - - -
Graham Brothers 1-Ton Chassis - - - - - - -
Graham Brothers 1½-Ton Chassis - - - - - - -
Delivered

బొంబాయి సైకలు ఏజెన్సీ

అండు మోటారు లిమిటెడ్.
౫౨, ౫౩, జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)

టెలి: నాం:—మోటర్ స్టర్సు. టెలిఫోను నం. ౨..

DODGE BROTHERS COMMERCIAL CARS

G. No. N. 45. No. M. 218

గోలకొండ పత్రిక
సుల్తానుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౪

STAMP